రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..మరో ఇద్దరికి గాయాలు

**యాచారం డిసెంబరు26,ప్రభాతవార్త :**
ద్విచక్ర వాహనం వెనుక నుండి ఇన్నో వా కార్ అతి వేగంగా ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాల పాలైన సంఘటన యాచారం పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.సిఐ సైదయ్య,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని మొండిగౌరేల్లి గ్రామానికి చెందిన కట్టెల నాని (18) కట్టెల సన్ని (17) వారి స్నేహితుడు మనోహర్ (16)లు మండల కేంద్రంలోని ఫంక్షన్‌కి వెళ్లి వస్తుడుగా డిఎస్ఆర్ గార్డెన్ సమీపంలో ఇనోవా టిఎస్ 0361 వాహనం వెనుక నుంచి వచ్చి అతివేగంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయలైయ్యాయి.నాని అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు.తీవ్ర గాయాలైన సన్నీ ,మనోహరులను హైదరాబాద్‌లోని ఓవైసి హాస్పిటకు తరలించినట్లు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సైదయ్య పేర్కొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు


సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించిన నేతలు

**తాండూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త :** భారత కమ్యూనిష్టు పార్టీ(సిపిఐ) ఆవిర్భావ వేడుకలను తాండూరులో ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి పండిత్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమ సమాజం కోసం సిపిఐ చేసిన పోరాటాలు విప్లవాల చరిత్రలో నిలిచాయని అభివర్ణించారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటం కోసం, ప్రజలందరు సుఖ శాంతులతో ఉండాలని ఎంఎన్ రాయ్ వంటి విప్లవ కారులతో 1920లోనే పార్టీ నిర్మాణం జరిగిందని, 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో భారత కమ్యూనిష్టు పార్టీ మొదటి మహసభను ఏర్పాటు చేసి పార్టీని ప్రారంబించారని గుర్తు చేశారు. నాయకులు, కార్యకర్తలు చేసిన వీరోచిత పోరాటాలు, త్యాగాలు మానవతవిలువలున్న ఈ దేశ ప్రజలందరు గుర్తించి పార్టీని గౌరవించాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుద పోరాటంతో పాటు బెంగాల్, కేరళ, మణిపూర్‌లలో స్వాతంత్ర్యానికి పూర్వం సిపిఐ ఆద్వర్యంలో చేసిన పోరాటాలు ప్రపంచ విప్లవ చరిత్రలో భాగమయినాయని అన్నారు. పార్టీ సిద్దాంతాలకు అనుగుణంగా సామాజికన్యాయం, సమసమాజ నిర్మాణం కోసం పేద, మద్య తరగతి ప్రజలు, కార్మికులు, విద్యార్థులు, మహిళల సమస్యల పరిస్కారంకోసం పోరాడుతూ వస్తుందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ కోసం ముందుగా సిపిఐ పార్టీ తీర్మానించి పోరాటం చేయడం జరిగిందని గుర్తు చేశారు. తాండూరులో కూడ ఎన్నో సమస్యలపై నిరంతరం పోరాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలు దగ్గరుండి జరిపించామని తెలిపారు. విద్యారంగ అబివృద్ధి కోసం, విద్యార్థులకు మంచి చదువులు అందించేందుకు అంకిత భావంతో కృషి చేశామని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా, పేద మురికి వాడలు, డ్వాక్రా మహిళల కోసం చైతన్యవంతం చేస్తూ వారికి అందుబాటులో ఉండి ఉద్యమాలు చేశామని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మునీర్ అహ్మద్, నాయకులు దస్తప్ప, నసీమాబేగం, లక్ష్మణ్, నర్సింలు, రాములు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**-ప్రజా పాలన కార్యక్రమాలు ఎనిమిది రోజులు**
**-దరఖాస్తు ఫారం ప్రతి ఇంటికి చేరాలి**
**-జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, డిసెంబర్ 26 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఆర్థిక ప్రగతి పెంచేందుకు చేపట్టిన కార్యక్రమం ప్రజాపాలన,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరం నందు జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమంపై సన్నాహక ముందస్తు సమావేశం నియోజకవర్గ స్థాయి అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా పాలన కార్యక్రమం కొరకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలన్నారు. డిసెంబర్ 28వ తేది నుండి జనవరి 6వ తేది వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 31 తేదీన ప్రభుత్వ సెలవు దినం కావున ఆ రోజు కార్యక్రమం ఉండదని తెలిపారు. ప్రజల నుండి దరఖాస్తు స్వీకరించే పథకాలు 1.మహాలక్ష్మి, 2. రైతు భరోసా పథకం, 3.గృహజ్యోతి పథకం, 4. ఇందిరమ్మ ఇల్లు పథకం, 5. చేయూత పథకం, ఈ పథకాలపై అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కుటుంబానికి ఒక దరఖాస్తు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజుకు రెండు గ్రామ పంచాయతీలలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. తహసీల్దార్, ఎంపిడివోలు, ఎంఈవోలు, డిప్యూటి తహసీల్దార్లు, టీములుగా ఏర్పాటు చేసుకొని కుటుంబాల వారిగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ప్రజలకు అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రెండు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కింది స్థాయి ఉద్యోగి నుండి పై స్థాయి అధికారుల వరకు అందరూ సమిష్టిగా పని చేయాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే వారికి మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి 100 దరఖాస్తులకు ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజా పాలన పై ప్రతి గ్రామంలో మున్సిపల్ వార్డులో ప్రచారం చేపట్టాలని దండోరా చేపట్టాలని, ఒకరోజు ముందుగా టామ్ టామ్ వేయించాలని సూచించారు.


సమావేశంలో పాల్గొన్న ఉన్నతాధికారులు, తదితరులు.

ప్రజా పాలన సంబంధించి ప్రతి కుటుంబానికి దరఖాస్తు అందేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మండల స్థాయిలో మున్సిపల్ స్థాయిలో దరఖాస్తుల స్వీకరణలో దరఖాస్తులను భద్రపర్చడంలో అధికారులు జాగ్రత్తగా వ్యవహారించాలని తెలిపారు. దరఖాస్తు స్వీకరణ నివేధికలను ఏరోజుకారోజు పంపించాలని తెలిపారు. స్వీకరించే దరఖాస్తులకు రిజిస్టరును నిర్వహించాలన్నారు. పోలీస్ సిబ్బంది దరఖాస్తులు తీసుకునే కౌంటర్ వద్ద బందోబస్తు క్రౌడ్ మేనేజ్మెంట్ చూడాలన్నారు. అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సంగీత, ఆర్డీవోలు సూరజ్ కుమార్ మల్లయ్య, శ్రీనివాస్, సాయిరాం, అనంతరెడ్డి, జడ్పిసిఈవో దిలీప్ కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ప్రభాకర్, సోషల్ వెల్ఫేర్ అధికారి రామరావ్, జిల్లా పంచాయతి అధికారి శ్రీనివాస్‌రెడ్డి, సిపిఓ సౌమ్య, తహసీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిగీతాశ్రమంలో శ్రీ చండీ హోమం

**న-పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హారీశ్‌రావు,మాజీ ఎమ్మెల్యేలు, కార్పోరేషన్ చైర్మన్‌లు**


కండ్లకోయలోని సాయిగీతాశ్రమంలో నిర్వయించి హోమంలో పాల్గొన్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు

**మేడ్చల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల సాయిగీతాశ్రమంలో మంగళవారం నిర్వహించిన శ్రీ ఛండీ హోమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు, కార్పోరేషన్ చైర్మన్‌లు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, నేత గాలి అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హోమం వద్ద పూజలు నిర్వయించి అనంతరం ఆశ్రమంలోని సాయిబాబకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం నిర్వహించే ఇలాంటి యజ్ఞాలు చేయడం పుణ్యఫలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు

# నేర రహిత సమాజ నిర్మాణానికి సీసీ కెమెరాలు కీలకం

**- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు**
**- డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత**
**- 136 కమ్యూనిటి కెమెరాలు ప్రారంభం**
**- మంచివాళ్ళ కోసమే ఫ్రెండ్లీ పోలీస్**


సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ప్రజాప్రతినిధులు

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**
నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాలు ఎంతో కిలకంగా పని చేస్తాయని రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ అన్నారు. మంగళవారం మంచాల మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన 136 కమ్యూనిటి సీసీ కెమెరాలను ప్రారంభించాలరు. ఈ సందర్భంగా రాచకొండ కమీషనర్ జి.సుధీర్ బాబు ఐపిఎస్, మహేశ్వరం జోన్ డిసిపి శ్రీనివాస్ ఐపిఎస్ మాట్లాడుతూ... అన్ని గ్రామల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వార గ్రామీణ ప్రాంతాల్లో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పాడుతుందని అదే విదంగా కేసుల చేధనలో ఏంతో ఉపయోగపడతాయన్నారు. యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని దానిని అని కట్టేందుకు ప్రతి ఒక్క పౌరుడు ఒక పోలీస్‌గా వ్యవహరించాలని సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొవాలన్నారు. డ్రగ్స్ అమ్మడం, సరఫరా చేయడం వంటి ఏలాంటి సమాచారం ఉన్నా ప్రజలు భాధ్యతగా పోలీసులకు సమాచారం అందించాలని , సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. తాము మంచివాళ్ళకే ఫ్రెండ్లి పోలీస్ లని చెడ్డవారికోసం కాదని స్పష్టం చేసారు. సిఐ కాశివిష్వనాథ్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ పరిధిలో మరిన్ని సీసీ కెమరాలు ఏర్పాటు చేస్తామని, ఇప్పుడు ఏర్పాటు చేసిన కెమరాలు పోలీస్ స్టేషన్‌కు అనుసందానం చేసినట్లు చెప్పారు. తాము అడగగానే సీసీ కెమరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎసిపి కె.ఎస్ రావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధైవ కార్యక్రమం అందరి బాధ్యత

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**


వేదగిరి గుట్టపై యజ్ఞం చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 26,ప్రభాతవార్త:**
దైవ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు భాధ్యతగా స్వీకరించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్ వేదగిరి గుట్టపై ఏర్పాటు చేసిన గాయత్రి మహాయజ్ఞం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దాదాపు ఇరువై నిమిషాల పాటు యజ్ఞం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేదగిరి గుట్ట అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన పెర్కొన్నారు. దైవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన సూచించారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరు దైవ కార్యమ్రంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రతి రోజులు పూజా కార్యమ్రాలు నిర్వహిస్తారని ఆయన అన్నారు. దైవిచింతన కలిగివున్నవారు ఇతరులకు హాని చేయరని ఆయన పెర్కొన్నారు. ప్రజలందరు ఐఖ్యంగ ఉండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలో తూంపల్లి గ్రామ సర్పంచ్ సంతోష మాయ బాలయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అలాగె రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చౌదరిగూడ గ్రామవాసి చంద్రశేఖర్ కుటుంబాన్ని ఆయన పరమార్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిట్టెం ధామోదర్‌రెడ్డి, మాజి జడ్పిటిసి శ్యాంసుందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, బీసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపిటిసి రజిత వెంకటయ్య, సర్పంచ్‌లు బాల్‌రాజు, గోపాల్, పాలమురు యాదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, వేదగిరి సంస్థాపకాచర్యడు మర్రి కృష్ణారెడ్డి, గిరిధర్ గోపాల్, ఎల్లేశ్వర్, సత్యయ్య, నర్సింహులు, వెంటేశ్వర్‌రెడ్డి, కావలి యాదయ్య, మల్లేష్, దీక్షిత్‌రెడ్డి, చందునాయక్, మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భడ్రైనేజీ నిర్మాణంతో సమస్యకు పరిష్కారం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**
భూగర్భడ్రైనేజీ నిర్మాణంతో డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 4వ వార్డులోని శివారెడ్డిగూడ మారుతీనగర్‌లో ఆమె భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. మున్సిపల్ సాధారణ నిధులు రూ.10 లక్షలతో కాలనీలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బండారి అంజనేయులుతో కలిసి చైర్‌పర్సన్ కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. 4వ వార్డులో వర్షం కురినప్పుడు డ్రైనేజీ సమస్యతో వరద నీరు రోడ్డుపైకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. 10 లక్షల రుపాయలతో ఇక్కడ డ్రైనేజీ నిర్మాణం చేయడంతో స్థానికులకు ఇబ్బందులు ఉండవదని ఆమె తెలిపారు. డ్రైనేజీ పైపులైన్ పనులు పూర్తి నాణ్యతతో పూర్తి చేయాలని ఆమె కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈకార్యక్రమమలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా తదితరులు పాల్గొన్నారు.


ఘట్‌కేసర్ శివారెడ్డిగూడ మారుతీనగర్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని యాదవ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి

# వణికిస్తున్న చలిపులి

**-భయపెడుతున్న పొగమంచు**




రాజీవ్‌రహదారిన పొగమంచుతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగ మారిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 26, ప్రభాతవార్త**
చలి పులి ప్రజలను మరింత వణికిస్తోంది. అదే విధంగ తెల్లవారు జాము నుంచి ఉదయం వరకు పొగమంచు ఏర్పడుతూ వాహనాల రాకపోకలకు కూడ అంతరాయం కల్గిస్తుంది. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ శీతాకాల పరిస్థితి ప్రజలను భయాందోళనకు గురి చేస్తుంది. ప్రతి రోజు ఉదయం 8.30గంటల వరకు కూడ చలి విపరీతంగ ఉండి ప్రజలకు వణికిస్తూ భయాందోళనకు గురి చేస్తుంది. అదే తరహాలో ప్రతి రోజు ఉదయం సమయంలో పొగమంచు దట్టంగ ఉంటూ ఉండటంతో ప్రజలు ఎక్కువగా ఇళ్లలోనే ఉండే పరిస్థితి దాపురిస్తుంది. ఎండ వెళ్లాకనే బయటకు వెళ్లె పరిస్థితి ఈ వారంలో నెలకొంది. ఈ రెండు, మూడు రోజుల నుంచి పరిస్థితి చలిపంజ విసురుతుంది. చిన్న పిల్లలు, వృద్దులు, అనారోగ్యంతో ఉన్న వారు చలిపంజాతో ఇబ్బందులు పడుతున్నారు. ఈసారి చలి కూడ తీవ్రంగ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలంటూనే జంకుతున్న పరిస్థితి ఏర్పడింది. సూర్యోదయం అయినా వెలుతురు ఎండ అంటూ గంటలు గడిచినా రాకుండ పోవటంతో పొగమంచుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులు పలువురు ఈ శీతాకాలంలో ఇబ్బందులు పడుతున్నారు. బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ఇందులో కరోనా వెరియంట్ కొత్తది వెంటాడుతుందన్న భయం కూడ ప్రజల్లో కనిపిస్తుంది. చలిపులితో, పొగమంచులతోనూ కొత్త వేరియంట్ ప్రభావం ఎలా ఉంటుందోనన్న భయంలోనూ ప్రజలు ఉన్నారు. చలిపంజాతో, పొగమంచుతోనూ ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు. పొగమంచు ఉండి వాహనాలను నడిపేవారు చాలా మంది ఇబ్బందులు పడుతున్న పరిస్థితి దాపురించింది. ఉదయం 8.30గంటల వరకు పొగమంచు ఉంటూ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. శీతాకాలం కావటంతో చలివణికిస్తూ ప్రజలను చాలా మందిని ఇళ్లకు పరిమితం చేస్తుందని చెప్పవచ్చు. వైద్యులు కూడ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలిన ప్రజలు రోగాల, అనారోగ్యానికి గురికాకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. డిసెంబరు నెలాఖరు కావటం, శీతాకాలంలో విపరీత చలితో ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడి భయాందోళనకు గురిచేస్తుంది. మరీ ఇంకా ఎన్నాళ్లు ఉంటుందోనంటూ భయం గుప్పిల్లో ప్రజలు ఉంటున్నారు. వాహనదారులు సంయంనం పాటిస్తూ వెళ్లాలని పలువురు సూచిస్తున్నారు. ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని పలువురు వాహనదారులకు సూచిస్తున్నారు.

# సమాజానికి పత్రీజీ చేసిన ధ్యానసేవ మరువలేనిది


మై హోమ్ ఇండస్ట్రీస్ అధినేత జూపల్లి రామేశ్వర్‌రావును సన్మానిస్తున్న పిరమిడ్ ప్రతినిధులు


నృత్యం చేస్తున్న కళాకారులు

**కడ్తాల్,డిసెంబరు 26 ప్రభాతవార్త :**
బ్రహ్మర్షి పత్రీజీ సమాజానికి చేసిన ధ్యానసేవ ఎవ్వరు మరువలేనిదని మై హోమ్ ఇండస్ట్రీస్ అధినేత, టివిఐ ఛైర్మన్ జూపల్లి రామేశ్వరరావు అన్నారు. 2013లో పిరమిడ్ ప్రారంభానికి వచ్చిన సందర్భంలో పత్రీజీని కలిశానని, ఈ సందర్భంగా పత్రీజీ తనను సత్కరించిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ది హైదరాబాద్ పిరమిడ్స్ స్పెషల్ సొసైటీ అధ్యక్షుడు కొరుప్రోలు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన మహాయాగం కార్యక్రమానికి సోమవారం రాత్రి ఆయన హాజరై మాట్లాడుతూ పత్రీజీ ఇచ్చిన వజ్ర ఆయుధం ధ్యానం అన్నారు. ఏదైనా పంచితేనే పెంచబడుతుందని, అమూల్యమైన ధ్యానాన్ని అందరికి పంచాలని అన్నారు.పత్రీజీ ఆశయాలను ముందుకు తీసుకువెళుతున్న వారి కుమార్తెలు పరిణి పత్రీ, పరిమళ పత్రీ కృషి అభినందనీయమని అన్నారు. గత 35 సంవత్సరాల నుంచి చిన్న జీయర్‌స్వామి శిష్యరికంలో ఆయన చూపిన సాత్విక మార్గంలో నడుస్తూ ఆయన ఆదేశాల మేరకు అనేక ధార్మిక కార్యక్రమాల్లో పాలు పంచుకున్నట్లు తెలిపారు. పనిగట్టుకుని ఓ వ్యవస్థను దుష్ప్రచారం చేసిన వారు కర్మఫలం అనుభవించాల్సిందేనని పత్రీజీ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. కలియుగంలో ధర్మం ఒక పాదం మీద ఉంటే, అధర్మం 3 పదాల మీద ఉంటుందని అన్నారు. అధర్మం చేసే వారికి భగవంతుడు ఎక్కువ సమయం ఇచ్చి తర్వాత శిక్షిస్తాడని అన్నారు. పిరమిడ్ వద్ద ఉన్న ప్రతి ధ్యాని మొహంలో ఉండే ఆనందాన్ని తాను దగ్గరగా గమనించానని చెప్పారు. ఇక్కడ పనిచేసే వారిలో సేవాభావం , అంకితభావం కనిపించిందని, దీనిని డబ్బుతో కొనలేమని సంతోషమే భగవంతుడని అన్నారు. నేడు ప్రపంచంలో ఎంత ధనిక దేశం అయినా, శాస్త్ర విజ్ఞానంలో ఎంత అభవృద్ధి చెందినా మానవత కోణం క్షీణించిపోతుందని అన్నారు. భూమి మీదకు కర్మలు అనుభవించడానికి వచ్చామని, ప్రపంచమంతా వసుదైక కుటుంబంగా భావించి మంచిగా జీవించాలని అన్నారు. ధ్యాన, ధార్మిక కార్యక్రమాలతో మనసు తేలికపడుతుందని అన్నారు. ఇక్కడ సాత్విక ఆహారంతో సంతృప్తిగా భోంచేస్తూ ప్రపంచాన్ని మర్చిపోయి తృప్తిగా జీవిస్తున్నారని అన్నారు. దేవుడు ఇచ్చిన దాంట్లో పది మందికి పంచితేనే ఆనందం అన్నారు. మనం చేసి కర్మలే మన వెంట వస్తాయని అన్నారు. పత్రీజీ ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలన్నారు. అందరు సోదర భావంతో ఉంటే ఏ మిటట్రీ టెక్నాలజీ అవసరం లేదన్నారు. గత టివి 9 యాజమాన్యం ఒక నక్సలైట్ బ్లాక్‌మెయిల్ వ్యవస్థ లాగా ఉండేదని అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను దెబ్బతీసి ఒక బ్లాక్‌మెయిల్ వ్యవస్థలాగా నడిచేదన్నారు. బిల్డింగ్, సిమెంట్ వ్యాపారం చేసే తాను టివి వ్యాపారంలోకి వస్తానని తాను ఎప్పుడు అనుకోలేదని, 2018లో టివి9 తీసుకోవడం కాకతాళీయంగా జరిగిందని అన్నారు. నేడు హిందీ, మరాఠీ, కన్నడ, గుజరాతీ, ఇంగ్లీస్, బెంగాలీతో పాటు భారతదేశంలోనే 28 కోట్ల మంది వీక్షించే అతిపెద్ద నెట్వర్క్‌గా టివి9 ఎదిగిందని అన్నారు. గత టివి9 యాజమాన్యం పిఎస్ఎస్‌ఎంపై దుష్ప్రచారం వల్ల ధ్యానుల మనోభావాలు దెబ్బతిన్న విషయం ఇక్కడికి వచ్చిన తరువాతే తెలిసిందని అన్నారు. కానీ నేడు టివి 9 వెతుక్కుంటూ పత్రీజీ పాదాల చెంతకు వచ్చిందని అన్నారు. టివి 9 ద్వారా ధ్యానం అందరికి అందించే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా అన్నదానానికి రూ. 1 కోటి విరాళం అందజేస్తానని అన్నారు. విజయభాస్కర్‌రెడ్డితో తనకు 45 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ దేవిని రామేశ్వర్‌రావును పిరమిడ్ సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి పాటుపడాలి : తలసాని శ్రీనివాస్ యాదవ్



గణేష్ దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 26 ప్రభాతవార్త: ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి పాటుపడాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోని శ్రీగణేష్ దేవాలయం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అ సౌకర్యం కలుగకుండా పాలక మండలి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఓడెల సత్య నారాయణ, మెంబర్లు వినోద్, అశోక్, వజీర్ మోహన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం



బేగంబజార్, డిసెంబర్ 26(ప్రభాతవార్త): స్వామి వివేకానందనగర్ కనకదుర్గమ్మ దేవాలయం చైర్మన్,మణికంఠ ఆశ్రమం,ఓం సాయి భజన మండలి వ్యవస్థాపకులు దివంగత ఎం.కిషన్ జ్ఞాపకార్థం అయ్యప్ప స్వాములకు ఆలయంలో అన్నదానం చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కనకదుర్గమ్మ అమ్మవారికి, అయ్యప్పస్వామికి ఆలయ పూజారి సంతోషాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం దివంగత ఎం.కిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ప్రతినిధి శ్వేత మాట్లాడుతూ తన తండ్రి ఎం.కిషన్ ఆశయ సాధన కొరకు కృషి చేస్తున్నారు.ప్రతియేటా నిర్వహించే బోనాల ఉత్సవాలు,దసర నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరికి సహాయ సహకారాలను తీసుకుని ముందుకు వెళ్లనున్నట్లు చెప్పారు. కార్తీకమాసంలో అయ్యప్ప స్వామి మాల ధరించి దీక్షా చేపట్టే స్వాములకు ఏవిధంగా సేవా కార్యక్రమాలు చేపట్టే వారు.అదేవిధంగా తాను కూడా ప్రతి యేటా స్వాములకు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో హరిజన అభ్యుధయ సంఘం అధ్యక్షులు ఎంపి.సదానంద్, ఆలయకమిటి అధ్యక్షులు పి.నాగేష్,కార్యదర్శి పి.మహేందర్,నవయువకులు కేతాన్, మిర్చి, మణికంఠ ఆశ్రమం స్వాములు ప్రవీణ్‌గురుస్వామి,సిద్దు,లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.భక్తులకు అన్నదానం చేశారు.

## లాలాపేట్‌లో నేడు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



వివరాలను వెల్లడిస్తున్న బిజెపి కంటెస్టడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి

తార్నాక, డిసెంబర్ 26 ప్రభాతవార్త: బిజేపీ సికింద్రాబాద్ అసెంబ్లీ ఆధ్వర్యంలో లాలాపేట్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని బుధవారం ఉదయం నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ బిజెపి కంటెస్టడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి పేర్కొన్నారు. ఈ మేరకు మేకల సారంగపాణి నాయకులు, కార్యకర్తలతో కలిసి లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్ వద్ద మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీసువచ్చిన వివిద సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహణ పెంచేందుకు వికసిత్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. సంక్షేమ ఫథకాలైన ఆయుష్మాన్ భారత్ కార్డులు, ఉచిత గ్యాస్ కనెక్షన్లతో పాటు వివిద పథకాలను అర్హులైన వారికి అప్పటికప్పుడే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే వారు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డీనేటర్ సుక్క గణేష్ ముదిరాజ్, నాయకులు వెంకటేష్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, పోచయ్య యాదవ్, రాము వర్మ, భిక్షపతి యాదవ్, రామకృష్ణ, శ్రీనివాస్ చారి, ఆకుల శ్రీనివాస్, జమ్మికుంట వేణు, కృష్ణమూర్తి, అయ్యప్ప రెడ్డి, అజయ్, గోవర్ధన్, మహేష్, ప్రమోద్, ఉపేందర్ యాదవ్, కరుణాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



కార్యక్రమంలో పాల్గొన్న
కామాటిపుర ఇన్‌స్పెక్టర్ కమాలా కుమార్,అశ్రిత హోం కోఆర్డినేటర్ పర్వతాలు

చార్మినార్, డిసెంబరు 26 ప్రభాతవార్త : బాలికలు కష్టపడి చదవటంతో పాటు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కామాటిపుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కమలా కుమార్ అన్నారు. అశ్రిత కమ్యూనిటీ కేర్ ప్రొగ్రాంలో భాగంగా పాతబస్తీ దూద్ బౌలిలోని అశ్రిత హోంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అశ్రిత హోం చిన్నారుల తల్లిదండ్రులకు ఉచితంగా రేషన్ కిట్స్ అందజేశారు.ఈ సందర్భంగా సిఐ కమలా కుమార్ మాట్లాడుతూ బాలికలు మంచి క్రమశిక్షణతో చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన తెలియజేశారు.టిడిపి నాయకులు బి.శ్యాంసుందర్,కమ్యూనిటీ బెస్ట్ కేర్ ప్రొగ్రామ్ కో ఆర్డినేటర్ వి.పర్వతాలతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ మహేంద్ర సంఘం అధ్యక్షుడిగా రేషం మల్లేష్

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మహేంద్ర సంఘం అధ్యక్షుడిగా బిఆర్ఎస్ సీనియర్ నేత రేషం మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బాగ్‌లింగంపల్లిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రేషం మల్లేష్‌ను వివిస్టీ వర్కర్స్‌యూనియన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా సత్కరించి అభినందించారు. మొదటిసారిగా సంఘానికి అధ్యక్షుడిగా ముషీరాబాద్ నుంచి ఎన్నిక కావడం విశేషం. మహేంద్ర సంఘం అభివృద్ధికి రేషం మల్లేష్ ఎంతో కృషి చేశారని, ఆయన చేసిన కృషి ఫలితంగానే నగర అధ్యక్షుడిగా రాష్ట్ర నాయకత్వం ఎంపిక చేసిందని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, కల్వగోపి, బాలరాజ్‌గౌడ్, రమేశ్, సత్యనారాయణ, వెంకటేశ్, రాజేశ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పద్యనాటకానికి జవసత్వాలు నింపాలి : మండలి బుద్ధప్రసాద్



ఆనంద్‌కు స్వర్ణకంకణ సత్కారం గావిస్తున్న బుద్ధప్రసాద్, ఆంజనేయరెడ్డి

రవీంద్రభారతి, డిసెంబరు 26 ప్రభాతవార్త : అమెరికాలో తెలుగుభాష, సంస్కృతి, కళల పరిరక్షణకు విశేష కృషిచేస్తున్న డా. కూచిభొట్ల ఆనంద్‌కు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఘనంగా ఆత్మీయ స్వర్ణకంకణ సత్కారం ప్రముఖుల చేతులమీదుగా గావించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో గుమ్మడి గోపాలకృష్ణ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవ వేడుకను పురస్కరించుకొని ముందుగా శ్రీసత్యసాయి కళానికేతన్, హైదరాబాద్ సమర్పణలో డిజిటల్ టెక్నాలజీతో శ్రీనాథుడు పద్యనాటకం 108వ ప్రదర్శన ఆకెళ్ళ రచన, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ శ్రీనాథుడుగా, డా. కూచిభొట్ల ఆనంద్ ప్రౌఢ దేవరాయలు ముఖ్యపాత్రల్లో అద్భుతంగా పోషించగా విచ్చేసిన అశేష నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను ఎంతగానో అలరించి మంత్రముగ్ధులను చేసింది. ప్రదర్శనానంతరం చెన్నూరి ఆంజనేయరెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపి పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్ విశిష్ట అతిథులు ఎల్వీ సుబ్రహ్మణ్యం, డా. కె.కృష్ణయ్య, డా. మూల్పూరి వెంకటరావు, అరవా రామకృష్ణ, డా. మహ్మద్‌రఫీ, డా. కళాజనార్దన్‌మూర్తి, దైవజ్ఞశర్మ, ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, వి.సతీష్ తదితరులతో కలిసి డా. కూచిభొట్ల ఆనంద్‌కు స్వర్ణకంకణధారణ కావించి ఘనంగా ఆత్మీయసత్కారం చేసి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత ను పుణికిపుచ్చుకొంటూ పద్యనాటకరంగంలో ఆధునీకరించాల్సిన అసరముందని, గుమ్మడి గోపాలకృష్ణ ఆదిశగా ప్రదర్శనలు కావించడం హర్షదాయకమని కొనియాడారు. చివరిగా ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన నిరుపేద వృద్ధకళాకారులు పలువురికి ఒక్కొక్కరికి 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు.

## గోపన్‌పల్లిలో అక్రమ నిర్మాణాలు నేలమట్టం



అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

గచ్చిబౌలి, డిసెంబరు 26 ప్రభాతవార్త : హైటెక్ మండలం శేరిలింగంపల్లిలో కబ్జా కట్టడాలపై అధికారులు చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని గోపన్‌పల్లిలో అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను మంగళవారం కూల్చివేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్‌పల్లి సర్వే నెంబరు 34లో గల ప్రభుత్వ స్థలంలో గతకొంత కాలంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి పలువురు గదులు, తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయమై సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు అక్రమ కట్టడాల మీద చర్యలకు ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాము ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. సర్వే నెంబరు 34 పరిధిలో గోపన్‌పల్లి రంగనాథ స్వామి దేవాలయం గుట్టను ఆక్రమించి చేపట్టిన 5 గదులను, పాక్షిక నిర్మాణాలను, పలు బేస్‌మెంట్లు, ప్రహరీగోడలను నేలమట్టం చేశారు. జెసిబి సహాయంతో ప్రభుత్వ స్థలంలో వెలసిన కట్టడాలను మొత్తం కూల్చివేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాము మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. సర్వే నెంబరు 34లో చేపట్టిన నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు ప్రభుత్వ స్థలం సూచించే బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని, మరోసారి సదరు స్థలం కబ్జాకు పాల్పడితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇందిరమ్మ రాజ్యంలో అందరికి న్యాయం జరుగుతుంది: మల్లు రవి



మల్లు రవిని సత్కరిస్తున్న చొప్పరి బాలకృష్ణ

సైఫాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త: గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేసిన వారికి ఇందిరమ్మ రాజ్యంలో ప్రాధాన్యత లభిస్తుందని టి-పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తోడ్పాటు ఇచ్చిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రజా సంఘాలకు చెందిన నాయకులకు ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి తగిన గుర్తింపు ఇస్తారని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా మంగళవారం పీపుల్స్ ఎడ్యుకేషన్ హాల్‌లో తనకు జరిగిన అభినందన సభలో మల్లు రవి ప్రసంగించారు. ఈ సభకు ఆర్‌పిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ చొప్పరి బాలకృష్ణ అధ్యక్షత వహించారు. మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిసు ్తందన్నారు. ఆల్ ఇండియా రాష్ట్రీయ దళిత సేన జాతీయ ఛైర్మన్, సీనియర్ జర్నలిస్టు జె.బి.రాజు, ఆర్‌పిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.మహేష్‌బాబు మాట్లాడుతూ నియంతపాలనపై యుద్ధభేరీ మ్రోగించిన ఆర్‌పిఐ, ఇండియన్ ప్రజా కాంగ్రెస్‌లను అభినందించారు.

ఐపిసి అధ్యక్షుడు డాక్టర్ కె.బి.శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోల్లపల్లి దయానందరావు, దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు గంటా మల్లేష్, మహిళా విమోచన సమితి అధ్యక్షురాలు చిత్రా శేఖరన్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం మల్లు రవి అన్ని వర్గాలను, పార్టీలను, కార్మిక సంఘాలను ఏకం చేసి విజయపథంలో నడించారని కొనియాడారు. బాలకృష్ణ మాట్లాడుతూ ఆర్‌పిఐ 65 నియోజకవర్గాలలో ప్రచారం చేసి కా ంగ్రెస్ పార్టీ విజయం కోసం తోడ్పడిందన్నారు. మల్లు పిలుపుపై తామంతా అన్ని సామాజిక వర్గాలను సమీకరించి నియంత పాలనకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని, లౌకికవాదం తెలియజేడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ భాషా, సుజీగౌడ్, కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర్య సాధనలో సిపిఐ చేసిన పోరాటాలు అమోఘం

### సిపిఐ జిల్లా నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావ్



నార్సింగి మున్సిపాలిటీలో సిపిఐ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను జరుపుకుంటున్న ఆ పార్టీ నాయకులు

నార్సింగి, డిసెంబర్ 26 ప్రభాతవార్త : దేశ స్వాతంత్ర్య సాధన కోసం సిపిఐ చేసిన పోరాటాలు అమోఘమని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావ్ పేర్కొన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపల్ పరిధిలో సిపిఐ 99.వ,ఆవిర్భావ వేడుకలు సీనియర్ నాయకులు శంకరయ్య, ఎస్.మల్లేష్‌ల నాయకత్వంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సింగ్ రావ్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 26.డిసెంబర్ 1925.లో సిపిఐ పార్టీని ప్రారంభించడం జరిగిందని, భారతదేశానికి స్వాతంత్ర్యంను తీసుకు రావడమే ధ్యేయంగా సిపిఐ పని చేసిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం సమ సమాజ స్థాపన కోసం, పీడిత ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షాన నిలబడి అధికార పార్టీని నిలదీస్తుందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలు చేసిన అనేకమంది సిపిఐ నాయకులు అధికార పార్టీ నాయకుల దాష్టికానికి బలైయ్యారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 4.వేల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు తమ ప్రాణాలను వదిలి, నిజాం నిరంకుశ పాలనకు అంతం పలికారన్నారు. దేశంలో ఎన్ని పార్టీలు వచ్చినా ప్రజల తరపున పోరాడేది మానరతం ఎర్ర జెండాలున్న కమ్యూనిస్టులు మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాబురావు, స్వామి, సురేష్, శ్రీను, బిటపతి, రమేష్, నరేష్, నర్సింలు, రాఘవేంద్రరావ్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త : నూతనంగా నిర్మిస్తున్న దేవాలయం అభివృద్ధికి తనవంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఫతేనగర్ డివిజన్ బిజెపి భరోసాయాత్ర (పాదయాత్ర) నిర్వహించిన సమయంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇచ్చిన హామీలో భాగంగా స్థానికుల ఆధ్వర్యంలో చేపడుతున్న షెడ్డు నిర్మాణ పనులను మంగళవారం రాజేశ్వర రావు పరిశీలించారు. నిర్మాణ పనులు, దేవాలయంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. దేవాలయానికి ఎల్లప్పుడు తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నాగేష్, సాయిలు యాదవ్, విజయ్ భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, మల్లేష్, శివరెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప శరణుఘోషతో మారుమ్రోగిన బాగ్‌లింగంపల్లి

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: స్వామి అయ్యప్ప శరణుఘోషతో మంగళవారం బాగ్‌లింగంపల్లి ప్రాంతం మారుమ్రోగింది. ప్రకాశ్ గురుస్వామి, మణికంఠ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన స్వామి అయ్యప్ప పడిపూజా కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములను అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అయ్యప్పస్వాములకు నిత్య ఆల్పాహారం

చిక్కడపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని ఎస్బార్టీ నల్లపోచమ్మ శ్రీ ఉప్పలమ్మ దేవాలయంలో బండారు గురుస్వామి ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్పస్వాములకు నిత్య ఆల్పాహారం ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ హాజరై ప్రారంభించి ప్రసంగించారు. డిసెంబరు 22న ప్రారంభమైన ఈ కార్యక్రమం 31వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి ఎనిమిదిన్నర గంటల నుంచి పదిన్నర గంటల వరకు కొనసాగుతుందన్నారు. అయ్యప్ప స్వాములంతా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, నేతలు సిహెచ్.యాదగిరి, బాలమురళీ, వై.యాదగిరి, సిద్దార్థ, సాయికృష్ణ, వెంకటేశ్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో చండీ హోమం

బేగంపేట డిసెంబరు 26,ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం చండీ హోమం నిర్వహించారు.ఉదయం గం 9.30నిలకు చండీ హోమం ప్రారంభమైంది.చండీ హోమం వేద పండితులు వేణుమాధవ శర్మ నేతృత్వంలో ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ హోమం కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు మెంబర్లు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సారస్వత పరిషత్తు బాలలకథా సంకలనాలకు కథలు ఆహ్వానం

నాంపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త : తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రతిష్టాత్మకంగా వెలువరిస్తున్న బాల సారస్వతం బాలసాహిత్య పరంపరలో త్వరలో ప్రచురించనున్న బాలలకథాసంకలనాల కోసం కథలను ఆహ్వనిస్తున్నట్లు పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య పత్రికా ప్రకటనలో కోరారు. బాలల మూర్తిమత్వ వికాసం, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ బాంధవ్యాలు, మానవతా, నైతిక విలువలు, శాస్త్రీయ దృక్పథం, మాతృభాషా సంస్కృతకులపట్ల అభిమానం వంటి అంశాలు కథావస్తువుగా ఎ4 సైజులో ఒకటిన్నర పేజీకి మించకుండా టైప్‌చేసి పంపాలి. సొంత రచన, కొత్త కథ అయి ఉండాలి. అత్యంత సరళమైనశైలిలో ప్రామాణిక భాషలో వ్రాయాలి. ఒకరు ఒకటికంటే ఎక్కువ కథలు పంపవచ్చునని, కథపై పేరు, చిరునామా వ్రాయవద్దని, ఉత్తమ కథలకు బహుమతులుంటాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బసవతారకం ఆసుపత్రి సిఈవోగా డా. కూరపాటి కృష్ణయ్య



డా.కురుపాటి కృష్ణయ్యను అభినందిస్తున్న చైర్మన్ నందమూరి బాలకృష్ణ, ట్రస్ట్‌సభ్యులు

హైదరాబాద్,డిసెంబరు 26,ప్రభాతవార్త: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నూతన ముఖ్యకార్యనిర్వాహణాధికారి(సిఈవో)గా డా.కూరపాటి కృష్ణయ్య నియమితులయ్యారు. ఈమేరకు మంగళవారం ఆసుపత్రిలో చైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా 40ఏళ్లపాటు వైద్యరంగంలో ఎంతో అనుభవజ్ఞుడుగా పేరెన్నిక కలిగిన అర్థోపెడిక్ సర్జన్ డా.కె.కృష్ణయ్య గతంలో మెడిసిటి సిఈవోగా పనిచేశారు. ఈసందర్భంగా బాధ్యతలు స్వీకరించిన డా.కృష్ణయ్యను చైర్మన్ నందమూరి బాలకృష్ణ నేతృత్వంలోని ట్రస్టుబోర్డు సభ్యులు ఆహ్వానిస్తూ ఆరోగ్యసేవల రంగంలో ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జెఎస్ఆర్ ప్రసాద్, ఎం.భరత్, డా.నోరి దత్తాత్రేయ, ఆ.పోలవరపు రాఘవారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఫేయిత్ బాప్టిస్టు చర్చి ఆన్వల్ స్పోర్ట్స్ వేడుక



క్రీడా పోటీల్లో పాల్గొన్న ఫేయిత్ బాప్టిస్ట్ చర్చ్ సభ్యులు

తార్నాక, డిసెంబర్ 26 ప్రభాతవార్త: తార్నాకలోని ఫేయిత్ బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో మంగళవారం లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో క్రిస్మస్ సందర్భంగా ఆన్వల్ స్పోర్ట్స్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ స్పోర్ట్స్ సంధ్భరంగా క్రికెట్, వాలిబాల్, ఖోఖో, లెమన్ స్పూన్‌తో పాటు నిర్వహించిన వివిధ రకాల పోటీలల్లో చర్చిప్రతినిధులు ఎంతో ఉత్సాహంగా ఆడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా క్రిస్మస్ తరువాత రోజున క్రీడలను నిర్వహిస్తామని చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి జనవరి 1న భహుమతులను అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు దయానంద్, ప్రశాంత్, విజయ్, ముఖ్య కార్యనిర్వాహకురాలు టీనా ప్రశాంత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల చెంతకు కిడ్నాపైన చిన్నారి

### పద్దెనిమిది నెలల చిన్నారిని కిడ్నాప్ చేసిన తల్లి, కూతురు అరెస్ట్



చిన్నారిని కటుంబ సభ్యులకు అప్పగిస్తున్న దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య

చార్మినార్,డిసెంబరు 26 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ కిషన్‌బాగ్ పార్కు ఆవరణలో 18 నెలల చిన్నారిని కిడ్నాప్ చేసిన తల్లితో పాటు కూతురిని బహదూర్‌పుర పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు.కిడ్నాప్ జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే పోలీసులు కిడ్నాప్‌కు గురైన చిన్నారిని తిరిగి కుటుంబ సభ్యలకు అప్పగించారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య,ఫలక్‌నుమా ఎసిపి సుధాకర్‌తో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. లంగర్ హౌస్ ప్రాంతానికి చెందిన ఫర్వీన్, షఫీక్‌లు భార్యా భర్తలు.కాగా సోమవారం ఫర్వీన్ తన 18 నెలల కుమార్తె సాల్వియాతో కలిసి కిషన్‌బాగ్‌లో ఉంటున్న తల్లి వద్దకు వచ్చింది.మధ్యాహ్నాం మూడు గంటల సమయంలో ఫర్వీన్ మరి కొంత మందితో కలిసి కిసన్‌బాగ్ పార్కును తిలకించటానికి వచ్చింది.షర్వీన్ పార్కు ప్రవేశ టిక్కెట్ తీసుకోవటానికి వెళ్లింది, తిరిగి వచ్చి చూడగా తన కుమార్తె సాల్వియా కనిపించ లేదు.కాగా పాతబస్తీ కిషన్‌బాగ్‌లోని మహమూద్‌నగర్‌కు చెందిన నసీం బేగం కూతురైన అయేషాబేగంకు నవాబ్ సాహెబ్‌కుంటకు చెందిన ఓ వ్యక్తితో 2012లో వివాహం జరిగింది. సంతానం లేకపోవటంతో అయేషా బేగం ఎవరినైనా పిల్లలను పెంచుకుందామన్న విషయాన్ని తల్లి నసీంబేగంతో చెప్పింది.ఫర్వీన్ పార్కు టిక్కెట్ తీసుకోవటానికి వెళ్లిన సమయంలో నసీం బేగం పదె ్దనిమిది నెలలు చిన్నారిని అక్కడ నుంచి తీసుకుని తన కూతురికి అప్పగించింది.రాత్రి ఏడు గంటల సమయంలో సాల్వియా కనిపించటం లేదంటూ ఫర్వీన్ కుటుంబ సభ్యులు బహదూర్‌పుర పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు సిసి కెమెరాలు ఆధారంగా పాతబస్తీ తాడ్‌బన్ చౌరస్తా వద్ద సోమవారం రాత్రి బాలికను కిడ్నాప్ చేసిన నసీం బేగం,అయేషా బేగంలను అదుపులోకి తీసుకున్నారు.తల్లీ కూతురు వద్ద నుంచి పోలీసులు పద్దెనిమిది నెలల చిన్నారిని స్వాధీనం చేసుకుని ఫర్వీన్ కుటుంబ సభ్యులకు అప్పగించారు.బహదూర్‌పుర పోలీసులు బాలికను కిడ్నాప్ చేసిన తల్లి నసీం బేగం,కూతురు అయేషాబేగంను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఫిర్యాదు అంద జేసిన నాలుగు గంటల వ్యవధిలోనే కిడ్నాప్ కేసును చేధించినందుకు దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య బహదూర్‌పుర డిఐ శ్రీశైలం,ఎస్ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది నాగరాజు,రాఘవేంద్ర,శ్రావణ్ కుమార్‌లను అభినందించారు.ఈ సందర్భంగా దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య మాట్లాడుతూ తల్లిదండ్రులు బయటకు వెళ్లే సమయంలో తమ పిల్లలను జాగ్రత్తగా చూసు కోవాలని కోరారు. బహదూర్‌పుర పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం

**-అధికారులపై కక్ష సాధింపు ధోరణి ఉండదు**

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ**



షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో ట్రబుల్ షూటర్స్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, తదితరులు

**నందిగామ డిసెంబరు26,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కట్టుబడి ఉందని,సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో సంక్రాంతిలోగా మరో రెండు పథకాలు అమలు చేసేందుకు విధి,విధానాలతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.మంగళవారం మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యుడు మామి శ్యాంసుందర్ రెడ్డి,ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్‌లు కలిసి షాద్‌నగర్ అభివృద్ధిపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గతంలో ఎంతోమంది భూకబ్జాదారుల కబంద హస్తాల్లో నలిగి అమాయకులు నష్టపోయారని భూకబ్జాలకు పాల్పడిన వారిని ఉక్కుపాదంతో తొక్కేస్తామన్నారు.ప్రజల,ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో ప్రజలకు,ప్రజల ఆస్తులకు రక్షన లేకుండా పోయిందని ఇకపై అటువంటి ధోరణి ఉండబోదన్నారు.ప్రజల ప్రభుత్వ సొమ్ముకు ఇందిరమ్మ రాజ్యంలో తాము కాపలదారుగా ఉంటామని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి డిసెంబరు26,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో కాలే జంగమ్మ మరణించారు ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలు, సర్పంచ్ చంద్రయ్య రూ. 2వేలు,ఎంపిటిసి తనయుడు రామస్వామి ఒక వేయ్యి రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,భగవాన్ రెడ్డి ,స్కూల్ వైస్ చైర్మన్ మల్లయ్య,బోదాసు జంగయ్య,దుద్దు స్వామి శ్యాంసుందర్, జలగం శ్రీశైలం,వంగ రవి, సత్యనారాయణ రెడ్డి,కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి,జలగం శివరాజా నరసింహ,రామచంద్రయ్య,పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో :** మండ పరిధిలోని చౌదర్‌పల్లి గ్రానికి చెందిన సినియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ బాలమైసయ్య తల్లి మరణించడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి 10వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.అదే విధంగా పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి5వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,డిసిసి ప్రధాన కార్యదర్శి అంజయ్య గుప్తా పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత



**తలకొండపల్లి డిసెంబరు26,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా మంగళవారం నిరుపేద కుటుంబానికి చెందిన బరకం రాములమ్మ,సాయిలు ఇంటి ఫీనిషింగ్ కోసం ట్రస్ట్ సిమెంట్, తదితర సామాగ్రిన్ని ఇప్పించారు.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవి,వార్డు మెంబరు విటల్,బోజ్జ మల్లేష్ యాదవ్,మహేష్,సజ్జ పాషా,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళికి యేసు జననం ఆదర్శం



దుస్తువులు పంపిణీ చేస్తున్న అధ్యక్షులు జెరుషలేము మత్తయ్య

**మాడ్గుల,డిసెంబర్26,ప్రభాతవార్త:-** ప్రపంచ మానవాళికి యేసు జననం ఆదర్శంమని క్రైస్తవ ధర్మప్రచార పరిరక్షన సమితి అధ్యక్షులు జెరుషలేము మత్తయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అవతారాన్ని దరించి,కన్యకగర్భంలో పరిశుద్ధత్మ ప్రేరణతో సాధరణ పేద కుటుంబంలో పశువుల పాకలో యేసు జన్మించారని గుర్తుకు చేశారు.ఆయన శాంతి బోధనలు ప్రజలందరికి ఆదర్శం అన్నారు. పాత బ్రాహ్మణపల్లి ది పెంతెకొస్తు మిషన్ చర్చిలో ప్రజలకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్,బ్రదర్ ఆరోగ్యం,ప్రభుదాస్‌ఏనోషు.జోసెఫిన్,వసంత ఏనోషు, జోసెప్, జాషువా హెప్సిభ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా పాలనపై అవగాహన

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 26,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రైతువేదికలో బుదవారం ప్రజా పాలన కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపడిఓ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన తెలిపారు. అవగాహన సదస్సు ఉదయం 11 గంటలను ప్రారంబమవుతుందని ఆయన పెర్కొన్నారు.



దత్త జయంతి సందర్భంగా మంగళవారం గణగాపూర్ దత్తత్రేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య

# ఘనంగా సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం



సిపిఐ జెండాను ఆవిష్కరిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, తదితరులు



జెండాను ఆవిష్కరిస్తున్న పాలమాకుల జంగయ్య




మొయినాబాద్ మండల కేంద్రంలో సిపిఐ ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**చేవెళ్ల, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** దేశ స్వాతంత్ర్య సాధనలో, తెలంగాణ తొలి, మలి ఉద్యమాల్లో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో కీలకమని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పేర్కొన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవంను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, చేవెళ్ల ఇంచార్జి కె.రామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న నాగపూర్ పట్టణంలో ఆవిర్భావించి నాటినుండి నేటి వరకు నిరంతరం బడుగు, బలహీన వర్గాల కోసం, కార్మిక,కర్షకుల కోసం నిరంతరం పోరాడుతూ కార్యక్రమాలు చేపడుతూ వెళుతుందని వివరించారు.అదేవిధంగా అప్పటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వంలో పార్టీ నుంచి 56 మంది శాసన సభ్యులతోన ప్రాతినిధ్యం వహించి కూడు, గూడు, గుడ్డ, మరియు దున్నే వాడికి భూమి కావాలని కార్మికులకు పనికి తగ్గట్టు వేతనంతో పాటు ఎనిమిది గంటలు రోజుకు పని ఉండాలని బ్యాంకులను జాతీయం చేయాలని ఉద్యమాలు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఎఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ప్రభులింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బి. సుభాన్‌రెడ్డి, జిల్లా ఎఐటియూసి కార్యదర్శి వడ్ల సత్యనారాయణ,బికెఎంయూ జిల్లా అధ్యక్షులు జె.అంజయ్య, మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి. మక్బుల్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, ఎఐటియూసి మండల అధ్యక్షులు శివ, ప్రధాన కార్యదర్శి శివయ్య, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ షారీలు,నాగర్ కుంట ఉపసర్పంచ్ రఘురాం, నారాయణ, మధు, మహిళా సమాఖ్య నాయ కురాలు విజయమ్మ, మీనాక్షి, యాదమ్మ, అంజిరెడ్డి, కృష్ణచారి, యాదగిరి పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో..**

**షాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** గత పాలకులు పేదలపైన అనేక రకాల పన్నులు వేసి ఇబ్బందులకు గురి చేసి అటు దేశాన్ని ఇటు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కుర్వగూడ, షాబాద్, నాగర్‌కుంట గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత ప్రభుత్వాలు అధిక ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి నిరుపేదల బతుకులు ఆగం చేశారన్నారు. నిరుపేదలకు అండగా ఎప్పుడు ఎర్రజెండా ఉంటుందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి నక్కలి జంగయ్య, నాయకులు శ్రీశైలం, రఘురాం, మధు, ఆనందం, నారాయణ, మల్లయ్య, రుక్కయ్య, రాములు తదితరులు ఉన్నారు.

**మొయినాబాద్ మండలంలో..**

**మొయినాబాద్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని మొయినాబాద్ మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి కె శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. మండల కేంద్రంలో, తోల్కట్ట గేటు దగ్గర సిపిఐ జెండా ఆవిష్కరణలో చేవెళ్ల నియోజకవర్గం సిపిఐ కన్వీనర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.రామస్వామి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.ప్రభులింగం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండాను సిపిఐ కన్వీనర్ కె.రామస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ 99 సంవత్సరాల వార్షికోత్సవాలు మీద బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం నిరంతరం పోరాటం చేసింది ఎర్రజెండా అని వారు పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల సిపిఐ కార్యదర్శి మలారి సత్తిరెడ్డి, చేవెళ్ల మండల మహిళా సమాఖ్య అధ్యక్షుడు వడ్ల మంజుల, ఎం.వెంకటయ్య, ఆర్.సత్యగౌడ్, ఎండి జలీల్, నర్సింహులు, వీరేందర్, అంబటి శ్యాం సుందర్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## కొల్‌కత్తాకు బయలు దేరిన జిల్లా ఎంప్లాయిస్ జెఏసి, టిఎన్‌జిఓస్ నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 26, ప్రభాతవార్త** కొల్‌కత్తాలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఆల్‌ఇండియా స్టేట్ గవర్నమెంట్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎంప్లాయిస్ జెఏసి నాయకులు, జిల్లా టిఎన్‌జిఓస్ నాయకులు పాల్గొనటానికి బయలు దేరారు. మంగళవారం వారు మేడ్చల్ జిల్లా నుంచి రైల్లో కొల్‌కత్తాలో జరిగే సభలో పాల్గొనటానికి వారు తరలివెళ్లారు. ఈ నెల 28నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఆ సభలకు వారు తరలివెళ్లారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ ఆధ్వర్యంలో వారు తరలివెళ్లారు. సిపిఎస్ రద్దు, ఐటి స్లాబ్‌ను 10లక్షలకు పెంచాలని, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని ప్రభుత్వ రంగాలను ప్రైవేట్ పరం చేయవద్దని ప్రభుత్వాలను సభ ద్వార డిమాండ్ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనియన్ సభ్యులు పాలుబాయి ఈశ్వర్, జిల్లా కార్యదర్శి భరత్, కోశాధికారి ఇఎస్ఎస్ గిరి కాంత్, ఇసి సభ్యుడు చంద్, నాయకులు శ్రీనివాస్,ప్రభాకర్, తరలివెళ్లారు.




.మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎంప్లాయిస్ జెఏసి, టిఎన్‌జిఓస్ నాయకులు కొల్‌కత్తాలో జరిగే సభకు వెళ్తున్న దృశ్యం

# ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో రామ మంత్రాక్షింతల ఊరేగింపు



ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో ఊరేగింపుతో ప్రజలకు ఆహ్వానాలను అందజేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎఫ్‌సీనగర్‌లో రామచంద్రస్వామి మంత్రాక్షింతలను ఊరేగించారు. అయోధ్యలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీరామజన్మభూమి మందిరంలో ప్రతిష్టాపనకు సిద్దంగా ఉన్న స్వామి మంత్రాక్షింతలను ప్రజలకు అందజేశారు. శ్రీశివశంకరి గోశాలకు అర్చక స్వాములు విచ్చేయగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మేళతాళాలతో స్వామికి భజన చేస్తూ శ్రీకాశీ కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో శ్రీశివశంకరి గోశాల శ్రీలలితా త్రిపుర సుందరి మందిరం వద్ద ఊరేగింపుగా తీసుకువచ్చారు. జనవరి 1 నుంచి 15 వరకు ప్రతి ఇంటికి శ్రీరామస్పర్శ అక్షింతలు, అయోధ్య శ్రీరామ మందిరం చిత్రపటం, ఆహ్వాన పత్రికలను అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శోభాయాత్ర సందర్భంగా కాలనీలో ప్రజలు పాల్గొని స్వామిని తలస్తూ ముందుకు సాగారు. స్థానిక కౌన్సిలర్ చందుపట్ల వెంకటొరెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, ప్రధానకార్యదర్శి బొక్క రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### వాహనదారులు పెండింగ్ చలాన్లపై రాయితీ పొందండి : ఎస్ఐ శంకర్

**బొంరాస్‌పేట్,డిసెంబర్26,ప్రభాతవార్త ః** తెలంగాణ ప్రభుత్వం వాహనదారులపై ఉన్న పెండింగ్ చలాన్లపై రాయితీ పొందాలని బొంరాస్‌పేట్ ఎస్ఐ శంకర్ తెలిపారు.పెండింగ్ చలాన్ల రాయితీకి సంబంధించిన జీఓను ప్రభుత్వం మంగళవారం విడుదల చేయడం జరిగిందని ఈ ఆవకాశంను వాహనదారులు వినియోగించుకోవాలన్నారు.ద్విచక్ర వాహనాలు,త్రీవిల్లర్ వాహనాలకు 80 శాతం రాయితీ,ఆర్టీసీ బస్సులకు 90 శాతం రాయితీ,కార్లు, భారీ వాహనాలకు 60 శాతం రాయితీ వర్తిస్తుందని అయన తెలిపారు.

## కత్తితో బెదిరించి నగదును లాక్కెళ్లిన దుండగులు

**-వాహనాన్ని ఆపి అడ్డగించి కత్తితో బెదిరించిన వైనం**

**శామీర్‌పేట, డిసెంబరు 26, ప్రభాతవార్త** శామీర్‌పేట సమీపంలోని ఫౌజి దాబావద్ద ఓ వ్యక్తిని నలుగురు దుండగులు బైక్‌లపై వచ్చి కత్తితో బెదిరించి బలవంతంగ 17వేల రూపాయలు లాక్కెళ్లినట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. ఈ సంఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం సిద్దిపేట్ జిల్లా రామారం గ్రామానికి చెందిన బక్కొళ్ల దుర్గయ్య అనే వ్యక్తి తన అశోక్ లిలాండ్ వాహనంలో బోయినిపల్లి (హైదరాబాద్) మార్కెట్‌కు వెళ్లి టమాటా లోడ్ దించేసి తిరిగి ఇంటికి చేరుకునే క్రమంలో మార్గమధ్యంలో శామీర్‌పేట ఫౌజీ దాబావద్దకు అర్ధరాత్రి సమయంలో చేరుకోగానే గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు వచ్చి ఆ వాహనాన్ని ఆపి దుర్గయ్య నుంచి కీలాక్కొని అదే వాహనంలో దుర్గయ్య తమ్ముడిని బెదిరించి దుర్గయ్యను చేతితో కొట్టి తన వద్ద ఉన్న 17వేల రూపాయలను బలవంతంగ తీసుకుని అక్కడి నుంచి వారు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**శామీర్‌పేట, డిసెంబరు 26, ప్రభాతవార్త** శామీర్‌పేట కట్టమైసమ్మ ఆలయం దగ్గర ఓ గుర్తు తెలియని వాహనం ఓ గుర్తు తెలియని వ్యక్తిని డీకొనటంతో తీవ్రగాయాలకు గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఈ నెల 22వ తేదీన శామీర్‌పేట కట్టమైసమ్మ ఆలయం దగ్గర ఓ గుర్తు తెలియని వాహనం గుర్తు తెలియని వ్యక్తిని ఢీ కొనటంతో అతని తలకు తీవ్రగాయాలు కావటంతో స్థానికులు చూసి వెంటనే శామీర్‌పేట ఆరోగ్యకేంద్రంనకు తరలించగ, సమాచారం అందుకున్న శామీర్‌పేట పోలీసులు తీవ్రంగ గాయపడిన వ్యక్తిని గాంధీ హాస్పిటల్‌కు తరలించి చికిత్సలు అందించటం జరిగిందని, మంగళవారం ఉదయం ఆయన చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతిచెందిన వ్యక్తి బ్లూకలర్ షర్ట్, బ్లూకలర్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు వారు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా శివారెడ్డి వర్ధంతి..నివాళులు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో మంగళవారం భూదాత స్వర్గీయ కొంతం శివారెడ్డి 37వ వర్ధంతిని నిర్వహించారు. శివారెడ్డిగూడకు భూమి దానం ఇచ్చిన భూదాతగా ఆయనను పిలుస్తారు. ఈసందర్భంగా శివారెడ్డి విగ్రహానికి ఆయన మనువండ్లు పూలమాళ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కొంతం నర్సింహ్మారెడ్డి, కొంతం శివాస్‌రెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



శివారెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యే సంజీవరెడ్డికి సన్మానం

**నాగల్‌గిద్ద, డిసెంబరు 26, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించి తొలిమారు శాసన సభ తలుపులు తట్టిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని మండలంలోని గౌడ్గామ జన్వాడ గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిల్‌పాటిల్, గురునాథ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు అంబేద్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన

**జహీరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 27వ తేదీ సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకాన్ని (సంఘం శరణం గచ్ఛామి) ప్రదర్శించనున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి. అఖిలేష్‌రెడ్డి తెలిపారు. అంబేద్కర్ జీవితం, ఆశయాలు, సిద్ధాంతాలను ప్రచారం చేయాలన్న సంకల్పంతోనే నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు వివరించారు. సంగారెడ్డి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నాటకాన్ని అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులు ప్రదర్శిస్తారన్నారు. నాటకాన్ని తిలకించేందుకు అంబేద్కర్ అభిమానులు, రాజకీయ నాయకులు, అంబేద్కర్ సంఘాలు పెద్ద సంఖ్య లో తరలిరావాలని కోరారు.

### ప్రజా పాలన గ్రామ సభలకు ఏర్పాట్లు పూర్తి : ఎంపిడివో

**నాగల్‌గిద్ద, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీ నుంచి మండలంలో ప్రారంభం కానున్న ప్రజా పాలన గ్రామసభలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంపిడిఓ కవ్‌లాస్ రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శు లతో గ్రామ పాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామసభల్లో పాటించాల్సిన పద్ధతులు, ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణపై పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడిఓ వివరించారు. విధి నిర్వహణలో అలక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా టాం-టాంచేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

### గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జహీరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న ప్రజా పాలన గ్రామసభలకు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామసభల నిర్వహణపై అవగాహన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించే 6 గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. 28న మండలంలోని చిరాగ్‌పల్లిలో ఉదయం, మధ్యాహ్నం కొత్తూర్(బి)లో గ్రామ పాలన సభలను నిర్వహిస్తారన్నారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి తుమ్మ ప్రసాద్, ఎంపిడిఓ పి సుమతి, ఎంపిఓ మహేష్, ఆయా శాఖల అధికారులు సర్పంచ్‌లు, ఎంపి టిసి సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### రాబోయే కాలంలో అభివృద్ధి చేయడమే లక్ష్యం

శామిర్‌పేట డిసెంబరు26,ప్రభాతవార్త : అహ్మదాబాద్ నగరానికి చెందిన వివాంటా ఇండ్రస్టీస్ లిమిటెడ్ (బీఎస్ఈ-541735) కాన్సెప్ట్ నుంచి అమలు వరకు ప్రాజెక్టులకు కన్సల్టెన్సీ,టర్న్ కీ సొల్యూషన్స్ అందిస్తోంది. డ్రోన్,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఏఐ అండ్ రోబోటిక్స్,విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ వంటి కొత్త విభాగాల్లోకి కంపెనీ అడుగుపెడుతోంది.కంపెనీ ఇప్పటికే డ్రోన్,ఈవీ వ్యాపారంపై పన్ని ప్రారంభించింది.రాబోయే కాలంలో దీనిని పెద్దది చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది.

## శ్రీరాముని అక్షింతల పంపిణీ



అక్షింతలను భక్తులకు పంపిణీ చేస్తున్న భాస్కరయోగి

**షాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** శ్రీరామ జన్మభూమిలో భవ్య రామమందిరం నిర్మాణం భారతదేశ ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుందని జాతీయ సాహిత్య పరిషత్ సంఘటన కార్యదర్శి భాస్కరయోగి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆయోధ్య నుంచి వచ్చిన అక్షింతల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జనవరి 22న బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా దేశంలో ప్రతి ఇంటికి ఆయోధ్య క్షేత్ర ట్రస్ట్ ద్వారా అక్షింతలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. జనవరి 15 వరకు ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఆయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ తర్వాత అక్షింతలు తలపై వేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, చంద్రయ్య, రాము, కిరణ్, రాహుల్‌గుప్తా,గొరేశ్వర్, మల్లేష్, రమేష్, రవి, గౌతమ్, రమేష్, జైపాల్‌రెడ్డి, పాపిరెడ్డి, గురుస్వామిఉన్నారు.

### ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి



మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,డిసెంబరు26,ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ నెల 28 నుండి జనవరి 6వ తేదీ వరకు ధరఖాస్తు స్వీకరణ కేంద్రాలను సద్వినియోగం చేసుకుని తమ ధరఖాస్తులను అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ కుమార్,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్,మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్,శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### 28నుండి ఆరు గ్యారంటిల ఎంపిక కోసం గ్రామసభలు

**షాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల హామీల కోసం ఈనెల 28వ తేది నుండి ఆయా గ్రామపంచాయతీలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అనురాధ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహాలక్ష్మి, రైతుభరోస, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువవికాసం, చేయూత వంటి పథకాలతో ఈ గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గురువారం షాబాద్, హైతాబాద్, కక్కులూర్, నాగర్‌కుంట, సోలిపేట్, తాళ్లపల్లి, చందన్‌వెళ్లి, మద్దూర్, శుక్రవారం సర్దార్‌నగర్, మన్మర్రి, మాచన్‌పల్లి, బోడంపహాడ్, నాగర్‌గూడ, బొబ్బిలిగామ, ముద్దెంగూడ, రేగడిదోస్వాడ, శనివారం కుర్వగూడ, తిమ్మరెడ్డి, కేసారం,ఎల్గొండగూడ, రుద్రారం, గొల్లూర్‌గూడ, కొమరబండ, సంకేపల్లిగూడ, సోమవారం చర్లగూడ, ఏట్లఎర్రవల్లి, అంతారం, పోతుగల్, కుమ్మరిగూడ, దామర్లపల్లి, సీతారాంపూర్, లింగారెడ్డి, మంగళవారం తిర్మలాపూర్, కేశవగూడ, అప్పారెడ్డిగూడ, మక్తగూడ, పోలారం, పెద్దవేడు, మల్లారెడ్డిగూడ, లక్ష్మారావుగూడ, బుధవారం నరేడ్లగూడ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ గ్రామసభలకు మండల స్థాయి అధికారులు తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయాధికారి, ఈవోఆర్డీల ఆధ్వర్యంలో కొనసాగుతాయన్నారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మద్యం మత్తులో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి

**శామీర్‌పేట, డిసెంబరు 26, ప్రభాతవార్త** పోతాయిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం మత్తులో ఉండి పురుగుల మందు తాగి అస్వస్తతకు గురి కావటంతో గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పోతాయిపల్లికి చెందిన దెయ్యాల అశోక్ అనే వ్యక్తి రోజు మాదిరిగా 24న రాత్రికి ఇంటి వద్ద మద్యం సేవించి అదే మద్యం మత్తులో ఉండి ఇంట్లో ఉన్న దోమలకు కొట్టే పురుగుల మందుని తాగి అస్వస్థతకు గురికాగ 26న ఉదయం తనకి ఆరోగ్యం బాగులేదని సహకరించటం లేదని తన భార్యకు తెలుపటంతో గాంధీ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తీసుకువెళ్లి చికిత్స చేయించగ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 11గంటల సమయంలో మృతిచెందినట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా



చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డిని కలిసిన శంకర్‌పల్లి బిఆర్ఎస్ నాయకులు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని ఆయన నివాసంలో శంకర్‌పల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల పోరాడాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కాంత్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహాపడిపూజోత్సవం



అన్నోజిగూడ శ్రీ ఆంజనేయ షిరిడిసాయి అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజోత్సవంలో భాగంగా స్వామి వారి కలశపూజలో పాల్గొన్న కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శ్రీ ఆంజనేయ షిరిడిసాయి అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజ... పంబ్బారట్టు పూజలు జరిగాయి. శ్రీ చంద్రమౌళి గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త బాలగోని బాల్‌రాజ్ గౌడ్, కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్ సమక్షంలో అయ్యప్ప స్వామి పడిపూజోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారిని పాలాభిషేకం, నేయ్యాభిషేకం, పుష్పాభిషేకం వంటి పూజలు చేశారు. గణపతి పూజలతో స్వామివారికి అభిషేక పూజలు అయ్యప్ప మాలధారణ వహించిన భక్తులు స్వామి వారిని కీర్తనలతో కొలుస్తూ పూజలు చేశారు. అనంతరం నిర్వహకులు భక్తులకు తీర్థ ప్రసాదంలతో పాటు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బాలగోని బాల్‌రాజ్ గౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు సామల కిరణ్‌కుమార్ రెడ్డి, బీజేపీ రాష్ట్రనాయకుడు ఎంపీపీ వై. సుదర్శన్‌రెడ్డి, పోచారం మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్, బాలగోని సుమన్ గౌడ్, అయ్యప్ప మాలధారణ భక్తులు, గ్రామస్తులు తదితరులు పెద్దఎత్తున స్వామి మహాపడిపూజోత్సవంలో పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ రద్దుతో తాడిపర్తి గ్రామస్తులు హర్షం

### -ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు



ఎమ్మెల్యేతో తాడిపర్తి సర్పంచ్ దూసర రమేష్ ,కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు మోతకాని మంజుల గ్రామస్తులు

**యాచారం డిసెంబరు26,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డి గెలవడం ఇబ్రహీంపట్నంకి శాపంగా మారిన ఫార్మాసిటీ రద్దు హర్షిందగ్గ విషయమని ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామస్తులు ఎమ్మెల్యేని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్ దూష రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మోతకాని మంజుల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఫార్మాసిటి రద్దుతో తమ చీరకాల కోరిక నేరవేరిందని ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఈ ప్రాంతానికి ఎంతో గొప్ప విజయం సాధించి పెట్టారని తమ భవిష్యత్తు ఏమైపోతుందనుకున్న తరుణంలో ఇలా తీర్పురావడం ఎంతో గొప్ప విషయమని భావించారు.కాలుష్య రహిత కంపెనీలు తీసుకువచ్చి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి సంస్థలతో ఇతర కంపెనీ ఏర్పాటు చేసి అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు.

## వైభవంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

**తాండూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
తాండూరులో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి మహాపడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వామివారి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి పంచామృతం అభిషేకం, కుంకుమార్చన చేశారు. 18మెట్లకు పూజలు నిర్వహించి మహామంగళ హారతి, నైవేద్యం సమర్పించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఏకదాటిగా పడిపూజ సాగింది. అనంతరం పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు, స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, మాజీ కౌన్సిలర్ సరితాగౌడ్, నాయకులు హరిగౌడ్ స్వామి పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న స్వాములు.

## ప్రజా సమస్యల పోరాటంలో సీపీఐ ప్రముఖ పాత్ర

**కొడంగల్,డిసెంబర్ 26ప్రభాతవార్త**
దేశ రాజకీయాల్లో భారత కమ్యూనిస్టు(సీపీఐ) పార్టీ నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నదని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్,నియోజకవర్గ కార్యదర్శి ఎండి.మైముద్ అన్నారు.సీపీఐ పార్టీ 99వ అవిర్బావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం స్దానిక ప్రజాదర్బార్‌లో సీపీఐ పార్టీ జెండాను అవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతు 99 సంవత్సరాల ప్రస్దానంలో విప్లవకర పార్టీగా సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు.నిజాం నిరంకుశత్వానికి వెట్టి చాకిరి విముక్తికి,జాగీర్దాలు,రజాకార్ల అగడాలకు వ్యతిరేకంగా మహోత్తర విరోచిత సాయుధ పోరాటాన్ని నిర్వహించిందన్నారు.భూ పోరాటాలు,భూ సంస్కరణలకై పోరాడి ప్రజా సమస్యల పోరాటంలో సీపీఐ ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు.ప్రజా సంఘాలు స్దాపించి వివిధ రంగాల్లో అనేక పోరాటాలు నిర్వహించి,కార్మిక హక్కులకై పోరాటాలు చేపడుతు మహిళా సాధికారత చట్టసభల్లో మూదవ వంతు రిజర్వేషన్‌లకై ఆందోళనతో ప్రజల పక్షాన నిలుస్తున్నదని తెలిపారు.కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు శ్యాంసుందర్,రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎండి.రహీం,ఏఐవైఎఫ్ ముస్తాఫా, అశ్వరయ్య,అనంతయ్య,అనంతమ్మ,బిచ్చప్ప,మహ మ్మద్ రఫీలతో పాటు జీహెచ్‌ఎంసీ నాయకులు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అద్యక్షులు ముసిరిప రాములు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్

## జనవరి 22 దేశ ప్రజలు గర్వించదగిన రోజు



చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రాంగణంలో అయోధ్యలోని భవ్యశ్రీరాముని అక్షింతల వితరణ కార్యక్రమంలో పాల్గొన్న చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్

**మొయినాబాద్, డిసెంబర్ 26 ప్రభాతవార్త:**
వచ్చే ఏడాది జనవరి 22న దేశ ప్రజలు ఎంతో గర్వించదగిన రోజు అని మనమంతా చెప్పుకోవడం జరుగుతుందని, పండుగలలోకెల్లా అయోధ్యలోని రామజన్మ భూమిలో విగ్రహప్రాణ ప్రతిష్ట పండుగ ఎంతో గొప్పదని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రాంగణంలో అయోధ్యలోని భవ్య శ్రీరాముని అక్షింతల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించగా రంగరాజన్ పాల్గొని మాట్లాడారు. 1947 జనవరి 22 నుంచి రామరాజ్యం రావాలని అప్పట్లో రాముడే నిర్ణయించినట్లు తెలిపారు. దీనిపై అప్పట్లో హిందువులు పలు సభల్లో వాగ్ధానం కూడా చేసినట్లు గుర్తు చేశారు. దేశంలోని ప్రతి ఇంటికి ఈ అక్షింతలు వెళ్లాలని సూచించారు. మనమంతా హనుమంతులమై పని చేయాలని అన్నారు. జనవరి 22న పెద్ద ఎత్తున పండుగ నిర్వహించుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వీక్షించే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తులంతా ఆ సమయంలో భజనలు, సంకీర్తనలు, రామనామ జపాలు చేయాలని కూడా ఆయన ఆకాంక్షించారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు అన్ని గ్రామాలకు జనవరి 15 నాటికి ప్రతి ఇంటికి చేరాలని అన్నారు. శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన అయ్యాక అక్షింతలు తలపై వేసుకోవాలని, అలాగే శుభకార్యాలకు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్రకు చెందిన మాజీ మంత్రి సంజయ్ సావర్కర్, అనంతగిరి జిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి శ్రీలత రెడ్డి, హిందు సంఘాల నేతలు అంజన్‌కుమార్ గౌడ్, దశరథరెడ్డి, గున్నాల గోపాల్‌రెడ్డి, సహదేవ్ గౌడ్, శ్రీరాములు, తూర్పు శ్రీనివాస్‌రెడ్డి, కుమ్మరి మహేందర్, ఇమ్మడి వినయ్‌రెడ్డి, మండలానికి చెందిన హిందు సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల హక్కుల కోసం సిపిఐ నిరంతర పోరాటం

### -జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్

**శామీర్‌పేట, డిసెంబరు 26, ప్రభాతవార్త**
పేదల హక్కుల కోసం, సంక్షేమం కొరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ తెలిపారు. మంగళవారం శామీర్‌పేటలో 99వ సిపిఐ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సిపిఐ జెండాను మండల కన్వీనర్ నరేందర్ ప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించారు. దీనిలో జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్‌తో పాటు జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులు సిహెచ్ దశరథ, జిల్లా అధ్యక్షులు నిమ్మల నర్సింహ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ 1925డిసెంబరు 26న సిపిఐ పార్టీ ఆవిర్భవించిందని, దేశ వ్యాప్తంగ సిపిఐ విస్తరించినట్లు, లక్షలాది మంది సభ్యులతో సిపిఐ పార్టీ కొనసాగుతూ పేదల కోసం పోరాడుతుందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం సిపిఐ పోరాటంలో కీలకపాత్ర పోషించిందని, భూమి లేని వారికి భూములు ప్రభుత్వం పంపిణీ చేసే విధంగ కృషి చేసిందన్నారు. రైతాంగం, కార్మిక,కర్షకుల కోసం సిపిఐ అనేక పోరాటాలు చేస్తూ వస్తుందని ప్రభుత్వాలను నిలదీస్తూ వస్తుందని ఆయన అన్నారు. భూస్వాములకు, జాగీరుదారులకు వ్యతిరేకంగ సిపిఐ పోరాటాలు చేసిందని, వారి హక్కుల కోసం సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వాలను నిలదీస్తూ సాధిస్తూ ముందుకు వెళ్లటం జరుగుతుందని డిజి సాయిలుగౌడ్ పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరంగ చేయకుండ సిపిఐ అడ్డుకుంటుందని ఆయన అన్నారు. సిపిఐ పేదల పక్షాన నిలుస్తుందని సాయిలుగౌడ్ స్పష్టం చేశారు. సిపిఐ పార్టీ తెలంగాణలో మరింత బలపడిందని పేదల పక్షాణ ఉంటూ పోరాటాలు కొనసాగిస్తుందని సాయిలుగౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులు సిహెచ్ దశరథ, జిల్లా అధ్యక్షులు నిమ్మల నర్సింహ్మా, మండల కన్వీనర్ డిజి నరేంద్రప్రసాద్, శామీర్‌పేట గ్రామ కార్యదర్శి డి.భూమయ్య, రైతు సంఘం నాయకులు కలమ్మ, కౌసల్య, ఎం.మల్లయ్య, వసంత, ధర్మారెడ్డి, అనిత, అభినంద్ తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలో సిపిఐ జెండాను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్,పాల్గొన్న సిపిఐ నాయకుల దృశ్యం

## మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల కాంగ్రెస్ నాయకులు పలువురు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి అభినందనలు తెలిపిన దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 26, ప్రభాతవార్త**
రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగ కలిసి అభినందనలు తెలియజేశారు. మంగళవారం వారు ఆయన నివాసంకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టటం, మంత్రిగా పొన్నం ప్రభాకర్‌గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించటం పట్ల శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు కంటం కృష్ణారెడ్డి, మూడుచింతలపల్లి మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు జి.హన్మంతరెడ్డి, జిల్లా నాయకులు గోనె మహేందర్‌రెడ్డిలు పాల్గొని మంత్రికి అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే,సిద్దిపేట్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి కూడ పాల్గొనటం జరిగింది.

## ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ

**బొంరాస్‌పేట్,డిసెంబర్26,ప్రభాతవార్త ః**
తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ఈ నెల 28వ తేది నుండి బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ప్రజల నుండి నూతన రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఎంపిడిఒ వెంకన్న గౌడ్ తెలిపారు.ప్రతిగ్రామంలో గ్రామపంచాయతీ భవనం,రైతువేదికలలో ప్రజాప్రతినిధులు,ఉన్నత అధికారి(టీం లీడర్) సమక్షంలో అధికారులు దరఖాస్తుల స్వీకరణ,ఎంపికప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 28వ తేది నుండి జనవరి 6వ తేది వరకు ఉదయం 8గంటల నుండి 12 గంటల వరకు,మధ్యాహ్నం 2గంటల నుండి 6గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు.

## పెండింగ్ చలాన్‌ల రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

### -సీఐ రాములు

**కొడంగల్,డిసెంబర్ 26ప్రభాతవార్త**
వాహనాల పెండింగ్ చలాన్‌లో ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సౌకర్యాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని సీఐ రాములు,ఎస్సై భరత్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతు ప్రభుత్వ ఉత్తర్వులు జీఓ నెంబర్659 ప్రకారం వాహనాలకు సంభందించిన పెండింగ్ చలాన్‌లను మంగళవారం నుంచి ప్రభుత్వం కల్పించిన రాయితీ ద్వారా చెల్లించుకోవాలని సూచించారు.ద్విచక్ర వాహనాల పెండింగ్ చలాన్‌లలో 80శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఆర్టీసీ బస్సులకు 90శాతం రాయితీ,నాలుగు చక్రాల వాహనాలు,ట్రక్కులకు సంభందించి 60 శాతం పెండింగ్ చలాన్‌లలో రాయితీ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.ఇందుకుగాను వాహనదారులు ప్రభుత్వం కల్పిస్తున్న పెండింగ్ చలాన్‌ల రాయితీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని పెండింగ్ చలాన్‌లను చెల్లించుకోవాలని తెలిపారు.

## కక్ష సాధింపు కోసమే ఫిర్యాదు..

**మాడ్గుల,డిసెంబర్26,ప్రభాతవార్త:-**
తనపై కక్ష సాదింపు కోసమే ఫిర్యాదులు,సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇర్విన్ గ్రామానికి చెందిన కాంత్రి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన తన మేనమామ వెంకటయ్యకు ఐదుమంది అక్కచెల్లెలు ఉన్నారు. వారికి తన తాతల నుండి వస్తున ఆస్తిలో తమకు వాటా కావాలని 2020 సంవత్సరంలో 741/2020కల్వకుర్తి సివిల్ కోర్టు,హైకోర్టు 17247/2021లో కేసు నమోదు చేశారు.దీంతో ఆగ్రహించిన వెంకటయ్య తమ ఆస్తులపై కాంత్రి కూమార్ కేసు వేయించాడని కక్షగట్టాడు. అప్పడి నుండి సందర్భం దొరికిన ప్రతిసారి కాంత్రికుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేసి కోట్లు రూపాయలు సంపాదించాడని సోషల్ మీడియాలో పోస్టు చేస్తుదేవారు.అయితే కాంత్రికుమార్ పెళ్లి సంబంధాల చూసిన ప్రతిచోట మాఅల్లుడు మంచివాడు కాదంటూ సంబంధాలను క్యాన్సల్ చేయించేవాడని ఆవేదన చెందాడు.ఇటీవల ఇర్విన్ గ్రామానికి చెందిన వెంకటయ్య సోదరుడు గోవింద్ కుమార్తెను వివాహంమైంది.దీంతో వెంకటయ్య తనపై మరింత కక్ష పెంచుకుని తనపై తప్పుడు ఫిర్యాదు,సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తునారు.తన తల్లి కేసు వేస్తే తనపై కక్ష సాధింపు చేస్తున్నారన్నారు.రెండు రోజుల క్రితం గ్రామ పెద్దల,సర్పంచ్ పుష్పలతజంగయ్యయాదవ్ సమీక్షంలో పంచాయితీ పెట్టాడానికి తమను హైదరాబాద్ నుండి పిలిపించారు.గ్రామంలోని రైతువేదిక వద్ద పెద్దల వద్దకు వచ్చి అక్కడి నుండి వెళ్లిపోయి తన మామ గోవింద్‌తో గొడవ చేస్తుడుగా అక్కడికి వెళ్లిన తనపై, తనమామ గోవింద్‌పై దాడిచేసి తన బట్టలు తనే చింపుకొని మాడ్గుల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాద్ చేయడం జరిగిదన్నారు.తన తల్లి చిన్నమ్మల కేసు విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని కాంత్రి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

### మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ ట్రస్టు ఆర్థిక సాయం

**కడ్తాల్,డిసెంబరు 26 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండల పరిధిలోని సాలార్పూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వడ్ల ఆచారి పరమపదించారు. గ్రామస్తుల నుంచి విషయం తెలుసుకున్న కడ్తాల్ మండల జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు నుండి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా సాలార్పూర్ ఎంపిటిసి ప్రియా రమేష్ రూ. వేలు వ్యక్తిగతంగా అందించారు. కన్నీటి సోకంలో మునిగి ఉన్న వారి కుటుంబాన్ని జడ్పీటిసి ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి ప్రియా రమేష్, సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఎంపిపి సువాలి పంతు, మాజీ ఎంపిటిసి సాయిలు,మాజీ సర్పంచ్ రామకృష్ణ, ఉపసర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు బాబాకుమార్,రాజు,శ్రీను,జయపాల్, నాయకులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సన్మానిస్తున్న మేకగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**నందిగామ డిసెంబరు26,ప్రభాతవార్త :**
నందిగామ మండలం పరిధిలోని మేకగూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వీర్లపల్లి మాట్లాడుతూ...తనను అభిమానంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా దన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యేను అభినందించిన వారిలో మేకగూడ అమర్‌నాథ్ రెడ్డి,రవీందర్ రెడ్డి,జైపాల్ రెడ్డి,విగ్నేష్ రెడ్డి,అడ్వకేట్ జంగయ్య యాదవ్,తదితరులు ఉన్నారు.

## ఫిలిం సెన్సార్‌బోర్డు మెంబర్‌గా మల్లేశంపటేల్

**పూడూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :**
ఫిలీం సెన్సార్‌బోర్డు మెంబర్‌గా వికారాబాద్‌జిల్లా పూడూరు మండల కేంద్రానికి చెందిన మల్లెగట్ల మల్లేశంపటేల్‌ను కేంద్రప్రభుత్వం నియమించింది.గతంలో పూడూరు మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన మల్లేశం,ప్రస్తుతం జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్నారు.పార్టీకి అంకితభవంతో సేవలందించిన దానికి గుర్తింపుగా కేంద్రపార్టీ సిఫార్సు మేరకు అడ్వైజరీ ప్యానల్ మెంబర్ ఆఫ్ సెంట్రల్ బోర్డుఫిలీమ్ సర్టిఫకెట్‌ను ఈ నెల 13వతేదీన అందజేశారు.ఈ పదవిలో ఆయన రెండు సంవత్సరాలు కొనసాగనున్నారు.ఈ సందర్భంగా మంగళవారం మల్లేశంపటేల్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను భారతీయ జనతాపార్టీ అధిష్టానంగుర్తించి సెన్సార్‌బోర్డు మెంబర్‌గా నియమించడం అదృ ష్టంగా భావిస్తున్నాని ఇకముందుకూడా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని, తనను ఈ పదవికి ఎంపిక చేసిన అదిష్టాన పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వివరించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాలి



వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్‌రెడ్డి

**కీసర,డిసెంబరు26,ప్రభాతవార్తః**
కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాల్లోని ప్రజలకు వివరంగా తెలియజేయాలని బిజెపి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చీర్యాల గ్రామ పంచాయతీ ఆవరణలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారంలో భాగంగా " వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ద్వారా అర్హులైన వారు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే 15 సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,పంచాయతీ కార్యదర్శి భాస్కర్, వార్డు సభ్యులు రాంరెడ్డి,నాయకులు శివలింగాల శ్రీనివాస్,వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు ప్రభుత్వం జీవనభృతి అందించాలి



తమ సమస్యలపై మాట్లాడుతున్న ఆటో కార్మికులు

**బొంరాస్‌పేట్,డిసెంబర్26,ప్రభాతవార్త ః**
తెలంగాణ ప్రభుత్వం ఎన్నకల హామీలలో భాగంగా మహలక్ష్మీ పథకం ద్వార రాష్ట్ర వ్యాప్తంగా మహిళాలలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని దీని ద్వార ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని ప్రభుత్వం స్పందించి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని బిఆర్‌టి యూనియన్ నాయకులు రాజేందర్, రవీందర్ అన్నారు.మహలక్ష్మి పథకం అమలు చేయకముందు ఆటో కార్మికులు ప్రతి రోజు 1వెయ్యి నుండి 2వేల వరకు సంపాదించేవారని ఇప్పుడు 5వందల రూపాయలు కూడా రావడంలేదని వారు తమ ఆవేదనను తెలిపారు.ఆటో కార్మికులు కిస్తూలు చెల్లించెందుకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కోనడంతోపాటు కుటుంబ పోషణ కూడా,పిల్ల చదువుల ఖర్చులకు కష్టంగా మారిందని ప్రభుత్వం ప్రతి ఆటో కార్మికునికి నెలకు 15వేల రూపాయాలు అందించి ఆదుకోవాలని వారు కోరారు.ఈ ఆటో యూనియన్ కార్మికులు రుక్మానాయక్,లాలు నాయక్ పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేయండి : ఎంపిపి

**దోమ.డిసెంబర్ 26 ప్రభాతవార్త :**
తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతున్న ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేయాలని దోమ మండల పరిషత్ అధ్యక్షురాలు అనుసూయ తెలిపారు.ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో తెలిపి గెలిచిన పరిగి శాసనసభ్యులుటి.రాంమెహన్‌రెడ్డి హామిలను నెరవేర్చుటకై ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు.దోమ మండలంలోని 36 గ్రామపంచాయతీ ప్రజలు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు.దోమ మండల ప్రత్యేక అదికారులుగా ఎంపిడివో,తహసిల్‌దార్,మండల పరిషత్ అధ్యక్షురాలిని నియమించడం జరిగిందని అన్నారు.వారిపర్యవేక్షణలో లబ్దిదారుల ఎంపికజరుగుతున్నట్లు పేర్కొన్నారు.కొత్తఇండ్లు,కొత్తరేషన్‌కార్డులకు, కొత్తపెన్షన్‌లకు,గృహలక్ష్మి,మహాలక్ష్మి పథకాలకు ఇతర పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ నెల 28 తేది నుండి జనవరి 6 వతేది వరకు దోమమండలములోని ఆయా గ్రామ పంచాయతీల వారు ఆ గ్రామ పంచాయతీ కార్యాలయములో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఆయా గ్రామల పంచాయతీ కార్యదర్శులను దరఖాస్తు తేదిలను వివరాల కొరకు సంప్రదించాలని తెలిపారు.

## రైతుబంధు నిధులు వెంటనే రైతు ఖాతాల్లో వేయండి

**దోమ.డిసెంబర్ 26 ప్రభాతవార్త :**
యాసంగి పంటలు వేసెందుకు సమయం ఆసన్నమైంది.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామిలలో బాగంగ రైతుబంధు నిదులు వెంటనే రైతుఖాతాల్లో జమ చేయాలని దోమ మండల పరిదిలోని బొంపల్లి గ్రామ ఉపసర్పంచ్ రఫీక్ అన్నారు.గడువు దాటిపోయిన రైతులకు పెట్టుబడి సహాయం అందడం లేదని తెలిపారు.కొందరికి రైతులకు మాత్రమే డబ్బులు పడ్డాయని,మిగితా రైతులకు ఇంతవరకు డబ్బులు పడలేదని అన్నారు.గత కేసిఆర్ ప్రభుత్వ హాయంలో పంట వేసె ముందే రైతుబంధు నిదులు రైతుల ఖాతాల్లో జమ అయ్యేవని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం వెంటనే రైతులబంధు నిదులను రైతు బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.